

మా ఆఫీసులో పనిచేసే సీతారామయ్యగారు ప్రమోషన్ల లిస్టులోకి వచ్చేశారు. ఆయన్ని గురించి పై ఆఫీసర్లందరు అద్భుతంగా రాసేశారు.

"ఇతను కష్టపడి పనిచేస్తాడు. ఒళ్ళు దాచుకోడు. రాత్రి ఒంటిగంటకు నిద్దర్లేపి "అబ్బాయ్! రెండువందల డబ్బయితొమ్మిది కరంటు ఏమయింది?" అంటే "సార్! రామాయిపాలెం తుమ్మచెట్టు సంగతి కదండి అది వేలం వేసెయ్యమని రాసేశాం. డిస్పాచిలో వుంద"ని కరెక్టుగా చెప్పేస్తాడు. అంతటి అఖండుడు" అని కొంతమంది రాశారు. "ఇతని వినయ విధేయతలు చెప్పుకోతగ్గవి. హనుమంతుడు కనక ఈ కాలంలో వుంటే, ఇతని దగ్గర కనీసం అర్నెల్లు ప్రొబేషనరుగా వుండి, కొన్ని కొన్ని విషయాలలో మెళుకువలు నేర్చుకొని తీరేవాడు. శీతారామయ్యగారు అంతటి స్వామిభక్తి పరాయణుడు" అని కొందరు రాశారు. మరికొందరు "మన డిపార్టుమెంటుకు శీతారామయ్యలాంటి ఆఫీసర్లు కనీసం కొందరు అవసరం. త్వరగా యితను పైకి రావాలి" అని రాశారు. తరువాత వాళ్ళు "కొందరేమిటి? నన్నడిగితే అందరూ శీతారామయ్యలాంటి వాళ్ళుండా లంటాను. లాగేయండి పైకి - చూస్తారేం" అంటూ రాశారు. ఇల్లా పై ఆఫీసర్లందరు శీతారామయ్యగారిని గురించి సూటిగా, చక్కగా, నొప్పకుండా బాగా రాసేశారు.

ఇదంతా యింతయిదిగా ఎందుకు చెపుతున్నానంటే ఒక్కొక్కసారి పై ఆఫీసర్లు బాగా రాసినట్టే కనిపిస్తుంది. కాని కొంచెం లోతుకుపోయిచూస్తే అసలు సంగతి అవుతుంది. ఉదాహరణకు మాకొక ఆఫీసరుగారు వుండేవారు. ఆయన బహు మంచివారు. కుర్చీకి పట్టిన నల్లుల్నికూడా చంపనిచ్చేవారు కాదు. ఆయన కిందవాళ్ళను గురించి యిల్లా రాస్తుండేవారు కాన్ఫిడెన్షియల్సులో. "ఇతడు యోగ్యుడు. పని బాగా చేస్తాడు. కాని చెప్పిన పని చెప్పినట్లుగా చెప్పినప్పుడు చెయ్యడు" అనో, లేకపోతే "ఇతను నిజాయితీ పరుడు. ఆఫీసుడబ్బు నయాపయిసా ముట్టుకోడు. కాని పదులూ వందలూ డబ్బు యితనికి అందుబాటులో వుండకపోవటం మంచిది" అనో రాస్తుండేవారు. కాని శీతారామయ్యగారి విషయంలో యిలాంటివి యేమీలేవు.

ఆఫీసర్ల లిస్టులో పడేటప్పటికి శీతారామయ్యగారిలో గొప్పమార్పు వచ్చేసింది ఆయనకు ఆఫీసులో ఒక స్థానం వచ్చేసింది. మా ఆఫీసరుగారు శీతారామయ్యగారిని ఎంతో గౌరవంగా చూసేవారు. ఎదట పడగానే వెంటనే కుర్చీ యిచ్చి కూర్చోమనేవారు. ఒక స్నేహితుడి మాదిరిగా సినిమా సంగతులు, యింటి విషయాలు కూడా మాట్లాడేవేవారు. ఇక ఆఫీసు విషయాలు దాపరికం లేకుండా చర్చించి. శీతారామయ్యగారి సలహా తీసుకొనేవారు. ఆఫీసులో జవాన్లు శీతారామయ్యగారిని స్పెషల్‌గా గౌరవించేవారు. మంచినీళ్ళు అందించే సుబ్బయ్య ఆయన అడిగితే ఒకటికి రెండుసార్లు గ్లాసు కడిగి మరీ యిచ్చేవాడు. వెనక నీళ్ళు తాగిన వాళ్ళ సిగరెట్టు వాసన ఆయనకు కొడుతుందేమోనన్నట్లు. ఆయనకు

కె. లక్ష్మీకాంతరావు

యిచ్చేపాట్లు అతిగౌరవంగా టేబులుమీదకు ఖాళులు చేసేవాళ్ళు. ఆయన పురమాయించిన పని నిమిషాలమీద జరిగిపోయేవి. మిగతా వాళ్ళం మేమందరం శీతారామయ్యగారిని కుర్ర ఆఫీసరుగా చూసేవాళ్ళం. ఆయన ఎదురుగా సిగరెట్లు తాగటం మానేశాం. 'సాబ్' అని పిలిచేవాళ్ళం ఆయన్ని. ఆయన ఎవట ఆఫీసరుగారిని గురించి మాట్లాడటం మానేశాం. ఎప్పుడయినా మాట్లాడితే ఆయన వెనకటిలాగా ఒప్పుకునేవారు కారు. "చూడండి. మన ఆఫీసరుగారు వేసిన ఆర్డర్లలో ఏమీ పొరపాటు లేదు. మనం కొంచెం వాళ్ళ బాధ్యతలుకూడా గమనించాలి. కొన్ని కొన్ని విషయాలు పైకి అన్యాయంగా కనిపించినా, జిల్లామొత్తం స్థాయిలో చూస్తే ఎందుకు చేశారో తెలుస్తుంది. "ఇవన్నీ తెలీకుండా ఊరికే మనం ఆయన్ని అనేస్తాం" అంటూ ఆఫీసరుగారిని సపోర్టు చేసేవారు. వెనకటిలాగా మాతో చనువుగా వుండేవారుకారు. మాటలుకూడా ఎక్కువగా మాట్లాడేవారుకారు. ఇల్లా శీతారామయ్యగారు తిమ్మరుసు సినిమా చూసొచ్చిన "స" సెక్షను సుబ్బారావు చెప్పినట్లు మానుండి మా


లేటారు.

ప్రతి ఆయన అతృతగా ప్రమోషను కాగితం ఎదురు చూడటం మొదలె... హైద్రాబాద్‌లో తెలిసిన వాళ్ళందే ...కు కాగితం ఎప్పుడొచ్చేదీ. ఏ స్టేజిలో ...న్నదీ రాయమని ఉత్తరాలు రాశారు. వాళ్ళందరు "అయిపోయింది. నీను సంతకాల్లో వుంది. ఇంకో వా... ... అరరు రావటం ఖాయం" అంటూ జవాబులు రాశారు. హైద్రాబాద్‌నుంచి వచ్చిన ప్రతి వాళ్ళు నేను కళ్ళారా నీపేరు చూశాను లిస్టులో. ఇంకో నాలుగయిదు రోజుల్లో ఆర్డర్లు వచ్చేస్తాయి. నీవు వెనకటి శీతారామయ్యలాగా వుంటే లాభంలేదు. సూట్లూ గట్రా కుట్టించు. గెజెటెడ్ ఆఫీసరులాగా మాటా వుంచీ అలవాటు చేసుకో" అంటూ పూరించారు.

కాని కొన్ని నెలలు గడిచినా శీతారామయ్యగారికి ప్రమోషను రాలేదు. ఈ లోపల కొన్ని లిస్టులు రావటం, కొంతమంది కుర్రకారు ప్రమోషను అయిపోవటం జరిగింది. కాని శీతారామయ్యగారు మటుకు ఆఫీసు తలుపు పుడిపక్క రెండో నెంబరు "ఎ" సెక్షను సీటులోంచి కదలటంమటుకు జరుగలేదు. దీన్లోవున్న మర్మమేమిటో ఎవ్వళ్ళకూ అంతుపట్టలేదు. ఆందరూ ఆశ్చర్యపడిపోయారు. పై ఆ సర్లుకూడా "ఏమిటిది ? చాలా తమాషా గా వుందే. నీకు ప్రమోషను ఎప్పుడో రావాలిసింది" అంటూ. ఇది ఎంత చిత్రంగా అనిపించిందంటే శీతారామయ్యగారికి, ప్రమోషనుకు మధ్య ఏదో అతీతశక్తి అడ్డుపడుతున్నట్టు అందరికి అనుమానం వేసింది.

శీతారామయ్యగారి హితు కొంతమంది "అబ్బాయ్, నీవు యిల్లా కూర్చుంటే పన్లు జరుగవు. లే ! సాగిపో ! హైద్రాబాదు రైలెక్కు ! అక్కడకుపోయి స్తిమితంగా వారం పదిరోజులు మైసూరు కేఫ్‌లో మకాం వెయ్యి. చూడాలిసిన వాళ్ళనంతా చూడు. మాట్లాడాల్సినదంతా మాట్లాడు. జర






పాలసినదంతా జరిపించు. ఆర్డరు కాగితం పుచ్చుకు చక్కారా. ఈ వూళ్ళో నీవు— అక్కడ నీ ప్రమోషను కాగితం వుంటే నీ కథ యింకొక బైలామజ్నూ సినిమాలా విషాదాంతం అయిపోతుంది" దని సలహా యిచ్చారు.

ఆ ప్రకారంగా శీతారామయ్యగారు పది రోజులు సెలవుపెట్టి హైద్రాబాద్ వెళ్ళిపోయారు. అక్కడ ఆఫీసులో తమసంగతి కనుక్కొన్నారు. వాళ్ళు ఈయన్ని గురించి చాలా జాలిపడారు. "మీ విషయంలో అన్యాయం జరిగింది. ఇది నిజం" అని ఒప్పుకొన్నారు. ...ని ఇప్పుడు మనం చేసేది యేమీలేదని ... కమరచి చెప్పారు. మళ్ళా కొదిరోజులలో యింకో లిస్టు జన్మిస్తుందని. దాన్లో మొదటిపేరు శీతారామయ్యగారిది వుండి తీరుతుందని గ్యారంటీగా చెప్పారు. తరువాత వాళ్ళు యీయన యిప్పించిన డిన్నర్లుతిని, చూపించిన సినిమాలు చూసి ఈయన పిల్లల్ని దీవించి యింటికి పంపించేశారు.


కొన్నిరోజుల తరువాత, అంటే ఇంకో మూడు లిస్టులు శీతారామయ్యగారి ప్రసక్తి లేకుండా వెళ్ళిపోయింతర్వాత శీతారామయ్యగారికి జీవితంమీద విరక్తి కలిగింది. వారికి పాడుప్రపంచం ఇంతేనా అనిపించింది. న్యాయం, ధర్మం ఎక్కడ ? అన్న జిజ్ఞాస కలిగింది. ఆయన వెంకటేశ్వరస్వామి వారికి ముడుపుకట్టి, గడ్డం పెంచటం మొదలెట్టారు. శనివారాలు, మంగళవారాలు రాత్రి అన్నం,

వగలు నీచు తింటం మానేశారు. మనిషి సగం అయిపోయారు. కళ్ళు లోతుకు పీక్కుపోయాయి. ఎప్పుడూ దిగులుగా శూన్యంలోకి చూస్తుండేవారు. ఉత్సాహం అనేది మనిషిలో లేకుండా పోయింది. విటమిను 'బి', తక్కువయినట్లు అయిపోయారు. ఆఫీసుపని యిదివరకులాగా చేసేవారుకారు. ఎవరయినా పలకరిస్తే వెర్రినవ్వు నవ్వి హూం అని మెల్లిగా మూలిగేవారు. ఆఫీసరు రిదగ్గరకు వెళ్ళటం తగ్గించేశారు. ఆయన కూడా యిదివరకల్లే కాకుండా మితంగా భాషించి, యీయన్ని వెంటనే వెనక్కి పంపించేసేవారు.

ఈ వాలకం చూసి మా అందరకూ జాలి వేసింది. తరువాత శీతారామయ్యగారికి పిచ్చి ఎక్కుతుందేమో నని భయం వేసింది. నిజంగా పిచ్చెక్కి ఏదన్నా డబ్బాలాంటిది తీసుకొని వాయించి "సోదర సోదరీ మణులారా, మనం ఆఫీసర్లు అవాలంటే నీతినిజాయితీ అక్కర్లేదు. పని అంతకంటె అక్కర్లేదు. సర్వీసుకు అంతకంటె విలువలేదు. వెధవ ఉద్యోగాలు! వెధవ ప్రమోషన్లు వీటికంటే కిళ్ళీ కొట్టెట్టుకుంటే నయం" అంటూ వూరిన బడి తిరుగుతే ఎట్లా చెప్పండి? అందుకని పరిస్థితులు చెయిజారి పోకముందే, ఆయన్ని ఓదార్చటం మొదలెట్టాం. "ఈ పాపపు ప్రపంచంలో అన్నీ మన మనుకొన్నట్టు జరగవని. అందుకని బాధపడి మనస్సు చెడకొట్టుకోవటం ధీరుల లక్షణం కాదని. ప్రమోషను తప్పక వస్తుందని ఎంతో యిదిగా చెప్పేవాళ్ళం. మధ్యాహ్నంపూట ఈయన్ని ఎదురుగుండా వున్న హోటలుకు తీసుకువెళ్ళి మా ఖర్చుతో కాఫీ అది పట్టించేవాళ్ళం. సినిమాలకు తీసుకువెళ్ళేవాళ్ళం. ఒంటరిగా దిగులుగా వుండకుండా అతని పక్కని కూర్చుని ఖబుర్లు చెప్పేవాళ్ళం. ఆఫీసు పనిలో సహాయపడుతుండే వాళ్ళం.

దీనికి ఇంకో కారణంకూడా వుంది. ఒకరోజు ఆఫీసరుగారు మాలో కొందర్ని పిలిచి "ఏమండి శీతారామయ్య యిల్లా అయిపోతున్నాడేమండి? హెడ్డాఫీసునుంచి వచ్చిన అర్జంటుకాగితాలు కూడ పెట్టుకూర్చుంటున్నాడు సమాధానాలు రాయకుండా. పైగా డ్రాఫ్టులో అన్నితప్పులు రాస్తున్నాడు. మళ్ళా నేను రాసుకోవలసి వస్తుంది. చూడండి! ఇల్లా అయితే ఇక్కడనుంచి ట్రాన్స్ఫరు చేసేయమనిరాసేస్తాను. కొంచెం మీరు చెప్పండి. అతనికి ఒంట్లో బాగుండకపోతే సెలవు పెట్టెయ్యమనండి. కాని యిల్లా పనిచెయ్యటం నాకు నచ్చ"దని ఖచ్చితంగా చెప్పారు. అందుకని మేమువరం శీతారామయ్యగారిని కంటికి రెప్పల్లె కాపాడటం మొదలెట్టాం. తరువాత ఆయన ఇంటికి వెళ్ళి శీతారామయ్యగారి భార్యతో రోజులో మూడొంతులు—అంటే ఆయన ఆఫీసుకు వచ్చి మళ్ళా కొంపకు చేరిందాక ఆయన భారం మేము వహిస్తున్నామని, ఇంటిదగ్గర వున్నప్పుడు ఆయనకు కష్టం కలుగకుండా చూసుకోవాలని ప్రమోషను ఎల్లాగూ కొద్దిరోజుల్లో వస్తుంది కనుక ఈలోపల ఈయన్ని నగలనీ, చీరలని బాధపెట్టొదని. కాస్త ఈయనకు యిష్టమైన కూరలు గట్రా వండిపెట్టమని సలహా






ఇచ్చాను.

శీతారామయ్యగారి గడ్డం, "చిట్టితమ్ముడు"లో శర్మగారి గడ్డం అంతకాక, మదన కామరాజు కథలో హీరో గడ్డమంత పెరిగిన తర్వాత ఒకరోజు ఉన్నట్టుండి ఆయనకు ప్రమోషను వచ్చినట్టు పైనించి కాగితం వచ్చేసింది. ఆరోజు మేము పొందిన ఆనందం యింతా అంతా కాదు. ఆయన్ని తెగ అభినందించాం. భుజాలమీద కూర్చోపెట్టుకొని ఆఫీసుఅంతా తిప్పాం. మాకే ప్రమోషను వచ్చినట్లు గంతులేశాం. ఇంకో సంగతేమిటంటే ఆయనకు ప్రమోషను యిచ్చి మా ఆఫీసులోనే మాపై అధికారిగా వేశారు. ఇక మనకు మంచిరోజులు వచ్చేశాయి మన శీతారామయ్యగారే ఆఫీసరు కనుక మనకష్ట సుఖాలు తప్పక ఆలోచిస్తారు అని సంతోషపడ్డాము.

శీతారామయ్యగారు చిరునవ్వుతో మా అభినందనలు స్వీకరించారు. క్లుప్తంగా థ్యాంక్సు, థ్యాంక్సు అని అందరికీ చెప్పారు.

తరువాత వారంరోజులకు ఆయన గౌరవార్థం ఒక పార్టీ ఏర్పాటు చేశాం. పూలదండలూ, ఫొటో వగయిరాలతో డబ్బుకు వెనక్కు తీయకుండా బ్రహ్మాండమైన యేర్పాటు చేసేశాం. శీతారామయ్యగార్ని పొగుడుతూ వుపన్యాసాలు దంచేశాం. మాలో కవిత్వ వాసనలున్న ఒకళ్ళిద్దరు పద్యాలు రాసేసి చదివేశారు. చివరకు ఆయన్ని ఒకటి రెండు ముక్కలు సెలవియ్యమని కోరాము.

శీతారామయ్యగారు గంభీరంగా కుర్చీ

లోంచి లేచారు. ఒక దగ్గు దగ్గి మెల్లిగా ఉపన్యాసం చెప్పటం మొదలెట్టారు. వారు చెప్పిందంతా దీన్లో రాస్తే మీరు ఈ పుస్త కాన్ని బ్రేకు వానులో వేసి తీసుకుపోవలసి వస్తుంది కనుక క్లుప్తంగా మనవిచేస్తాను. మొదట ఆయన మేము చూపిన గౌరవానికి ఎంతో కృతజ్ఞుణ్ణి అన్నారు. టీపార్టీలో ఒసగబడ్డ పదార్థాలు చాలవరకు బాగా వున్నాయని. కారబ్బూందిలో ఉప్పు ఎక్కు వపటం, టీలో కొంచెం పంచదార తక్కు వవటంలాంటివి బహుస్వల్ప లోపాలని, అవి పరిగణింపదగ్గవి కావని చెప్పారు. రెండు గంటలసేపు తమ పుట్టుపూర్వోత్త రాలను గురించి చెప్పారు.ఏవూళ్లో పుట్టింది. ఎక్కడ పెరిగింది, ఎక్కడ చదివింది. ఏ ఏ కోర్సులకు వెళదామనుకొంది ఘళ్ళా ఎందుకు మానేసింది. ఉద్యోగంలో ఎల్లా చేరింది మొదలైనవి వివరంగా చెప్పారు. తరువాత ఆఫీసులో ఎల్లా పని చేయాలిసింది విశదీకరించారు. అందరము కష్టపడి పని చేయాలని,ఆఫీసుకు పేరు తేవాలనిఅన్నారు. చీటికిమాటికి సెలవలు పెట్టకూడదన్నారు. మరీ అవసరమైతే తప్ప నాయనమ్మకు తేలు కుట్టిందనో, తాతయ్యకు వాంతులనో సెలవలు పెట్టటం తనకు నచ్చదన్నారు. ఆఫీసుటైము వ్యర్థం చేయటం. ఫైల్సుమధ్య డిటెక్టివు నవలలు చదవటం, బాతాఖానీలు కొట్టటం లాంటివి చేయకూడదు అన్నారు. నాలుగింటినుంచి గడియారం చూస్తూ కూచో కుండా పని బాగా చెయ్యాలన్నారు. మాకు ఏవయినా కష్టాలుంటే, తమకు చెపితే వాటిని గురించి శ్రద్ధగా చూస్తామన్నారు.

ఇహ తాము పరిపాలనలో నూతన శకం ప్రారంభిస్తామన్నారు: జీతాలు, ఇంక్రిమెంట్లు. టి ఏ బిల్లులు లాంటివి చకచకా పంపించే యేర్పాట్లు చేస్తామన్నారు. ఎవరి పరిమితుల్లో వాళ్ళను పుంచుతామనిగాని క్రింది వుద్యోగస్తులు. పైవాళ్ళను ఎదురు తిరిగి మాట్లాడటంలాంటివి సహించమన్నారు. అందరికి న్యాయం కలిగేటట్లు చూస్తామన్నారు. తమ హయాం కేవలం రామ రాజ్యాన్ని మరిపిస్తుందని. ఇంతెందుకు తాము ముందర జీపు ఎక్కి కూర్చుని. మిగతా తాబేదార్లను చక్రాలమీంచి పాకి ఎక్కి కూర్చోమనటంకూడా జరగదని నొక్కి వక్కాణించి ఉపన్యాసం ముగించారు. అరువు తెచ్చి ఎరేంజి చేసిన బల్లలు విరిగేలా బాదేసి, చేతులు నొప్పి పెట్టిందాకా చప్పట్లు కొట్టేం.

పదిరోజులకు అనుకోని సంఘటన ఒకటి జరిగింది. మా సీతారామయ్యగారికి వేరో చోటుకి ట్రాన్స్ఫరు వచ్చేసింది.మేమందరం విచారసాగరంలో మునిగిపోయాము. కళ్ళ నీళ్ళతో ఆయనకు వీడ్కోలు చెప్పాము. శీతారామయ్యగారు కూడ మమ్మల్ని వదల లేక వదలలేక వదిలి వెళ్ళిపోయారు.

తరువాత కొన్నాళ్ళకు అసలు సంగతి తెలిసింది. తమకు ఇక్కడనుంచే ప్రమోషను అయింది గాబట్టి, ఇక్కడే ఆపీసరుగా పనిచేయటం చాల కష్టమని, అందరూ తెలిసినవారు కనుక పరిపాలన సాగించటం దుర్లభమని శీతారామయ్యగారే పైకివ్రాసి ట్రాన్స్ఫరు తెప్పించుకొన్నారని.





# హాలుని గాథలలో గోపాల బాలుడు

ఆసి దీని నైపుణ్యం నవిసిపోనూ ! ఎంత తెలివితేటలే ! దీనికికూడా పుట్టిందీ వలపు వెర్రి ? వాణ్ని చూడగానే పూచిన పూవుల గురివిందలాగ ఊగిసలాడి పోతుంది. అంత ఇదవుతుంటే ఈ అపవారితకాలూ, అపహితలూ దేనికి? మాకు లేవూ ప్రేమలు ? వాటిని తెలుపడానికి వేళలూ, పాళలూ లేవూ? ఏమిటో అనుకున్నాను. గడుసుదే !

నరనం జరుగుతూందా? జరిగినంతసేపూ ఎక్కడో ఉంది దాని మనసు. పదిమందితోపాటు కృష్ణుడూ చూస్తున్నాడా ! వాడి ఒక్కడి మెప్పే కావలసి వచ్చిందా దీనికి ? చూపంతా వాడిమీదే. ఇక్కడ అడుగులు కలవవే అంటే, వినిపించుకోనక్కరలే ? నర్తనం ముగిసిందా ? అందరూ కరతాళధ్వనులు చేశారు. బాగుంది.

దీని చతురత చట్టుబండలు కానూ. నా దగ్గిరికివచ్చి పొగడి, భుజం తట్టి, వీపు నిమిరి, చప్పున చెక్కిలి ముద్దు పెట్టుకుంది. చెలిమికత్తె సంతోషించిందిలే అనుకున్నాను. అందరినీ వరసగా ముద్దుపెట్టుకుంది. అందరినీ మెచ్చుకుందిలే, వెర్రిబాగులది అనుకున్నాను. దీని నంగనాచితనం ఇంగలంకానూ. పట్టేశాను, ముద్దుపెట్టుకోడానికి కారణం.

నర్తనం ఆగి అందరూ నిలబడ్డారా. అందరి చెక్కిళ్ళు మెరిసిపోతున్నాయి సంబరంతో. అటు తిరిగిచూశానో లేదో, మూడో గోపిక చెక్కిలిమీద ఏదో నీలంగా బొమ్మ కనిపించింది. తేరిపారజూస్తే కృష్ణుని బొమ్మ. ఎవరైనా గీశారా ? నర్తనం కోసం వ్రాయించుకొందా ? అనుకున్నాను. కాదు. అద్దంలోలాగ పడింది అచ్చు. మరొక గోపికను చూశాను. ఆమె చెక్కిలీ అంతే, గట్టుమీద నిలబడ్డ కృష్ణుని బొమ్మే అది. దీని తెలివితేటలు తరగిపోనూ. ఎలా కనిపెట్టిందో ముందుగానే. ముద్దుపెట్టుకుంటూ వెళ్ళుతున్నది. అక్కడే ఉన్నాడుగా. ముద్దుపెట్టుకోకూడదూ ? ఈ వగలూ, వయ్యారాలూ పోవడం కంటె ?

ఎలా వచ్చాయే నీకు ఈ విద్దెలు ? నిన్ను అనడం ఎందుకు ? ఆ మన్మథ మహారాజు ఉన్నాడే. వాడు పూనాడంటే ఇంతే నమ్మా ఇంతే. ఎక్కడ లేని జాణతనమూ వస్తుంది.

ణచ్చణ సలా హణణిహేణ  
పాస పరి సంఠి ఆణి ఊణగోలీ!  
సరిస గోవిఆణ చుంబఇ  
కవోల పడి మాగఅం కణ్హం. 2—14

(నర్తన శ్లాఘనిభేన - పార్శ్వ పరి సంస్థితా నిపుణగోపీ,  
సదృశ గోపీనాం చుంబతి - కపోల ప్రతిమాగతం కృష్ణం.)